# <u>పత్రికా ప్రకటన</u>

తేది.10.12.2017.

# <u>నలుగురు సభ్యుల ఏటిఎం దొంగల ముఠా అరెస్ట్</u>

## *6 కేసుల్లో రూ.61 వేల నగదు స్వాధీనం*

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ నేరాలను అరికట్టి నిందితులను పట్టుకునేందుకు పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై సిసిఎస్ పోలీసు పోలీసులు నగరంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.10.12.2017న సత్యనారాయణపురం బి.ఆర్.టి.ఎస్. రోడ్డు, ఎస్.బి.ఐ. ఈ-కార్నర్ సమీపంలో అనుమానాస్పదంగా తచ్చాడుతూ సిసిఎస్ పోలీసుల రాకను గమనించి పారిపోయేందుకు ప్రయత్నించిన నలుగురు అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో నలుగురు నిందితులు కలసి ఒక ముఠాగా ఏర్పడి ఏ.టి.ఎం. కేంద్రాల వద్ద వృద్ధులను మరియు మహిళలను ఎంచుకుని, వానిని పక్కదారి పట్టించి వారి ఏ.టి.ఎం. కార్డులను ఉపయోగించి దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడి కావడంతో**<u>నలుగురు నిందితులను సిసిఎస్ పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.61 వేల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.</u>**

గుంటూరు జిల్లా కర్లపాలెంకు చెందిన కాటూరి వెంకటేష్ (21), ప్రకాశం జిల్లా మార్టూరుకు చెందిన సూరగాని సీతారామయ్య (32) వీరిద్దరు పాత నేరస్తులు, గుంటూరు జిల్లా పొన్నూరుకు చెందిన షేక్ ఫిరోజ్ (30) మరియు గుంటూరు జిల్లా ఆలూరుకు చెందిన పేర్లి రమేష్ (27)లు లారీ డ్రైవర్లు మరియు క్లీనర్లుగా గతంలో పని చేసేవారు. ఒకే వృత్తిలో ఉండటం కారణంగా వేరు వేరు ప్రాంతాలకు చెందిన వీరి మధ్య పరిచయాలు ఏర్పడి తరచూ మాట్లాడుకునే వారు. నలుగురు నిందితులకు మద్యం ఇతర చెడు అలవాట్లు ఉన్నాయి. తాము చేసే పనిలో వచ్చే ఆదాయం జల్సాలకు సరిపోకపోవడంతో నలుగురు కలసి దొంగతనాలు చేయడం ద్వారా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకుని ఒక ముఠాగా ఏర్పడి, నేరాలు చేయడానికి ఏటిఎం కేంద్రాలను ఎంపికున్నారు.

నలుగురు నిందితులు ఏటిఎం కేంద్రాలకు నగదు డ్రా చేయడానికి వచ్చే వృద్ధులు మరియు మహిళలను లక్ష్యంగా చేసుకుని వారిని ఏమార్చి, వారి వద్ద ఉన్న ఉండే ఏటిఎం కార్డును తీసుకుని, వారికి సహాయం చేస్తున్నట్లు నటించి వారి పిన్ నంబరు తెలుసుకుంటారు. అనంతరం వారిని మాటల్లో పెట్టి నిందితుల వద్ద ఉండే పనిచేయని ఏటిఎం కార్డును బాధితులకు ఇచ్చి, బాధితుల ఏటిఎం కార్డుతో అక్కడి నుండి క్షణాల్లో బయటకు వెళ్ళిపోయి వేరే ఏటిఎం కేంద్రంలో బాధితుల యొక్క నగదు డ్రా చేస్తారు.

ఈ తరహా నలుగురు నిందితులు **<u>పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో-1, సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్‌లో-2, ఒన్‌టౌన్ పోలీస్టేషన్ పరిధిలో-1 మరియు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 మొత్తం 6 నేరాలు చేశారు.</u>**

ఈ మధ్యం కాలంలో ఏ.టి.ఎం. కేంద్రాల వద్ద జరుగుతున్న ఈ తరహా నేరాలపై దృష్టి సారించిన సిసిఎస్ పోలీసులు ఏ.టి.ఎం. కేంద్రాల పరిసరాల్లో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ది.10.12.2017న సత్యనారాయణపురం బి.ఆర్.టి.ఎస్. రోడ్డు, ఎస్.బి.ఐ. ఈ-కార్నర్ సమీపంలో అనుమానాస్పదంగా తచ్చాడుతూ సిసిఎస్ పోలీసుల రాకను గమనించి పారిపోయేందుకు ప్రయత్నించిన **<u>నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.61 వేల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.</u>**

--xx--